"మధురమైన పిల్లలూ - మీరు చాలా ఉన్నతమైన జాతికి చెందినవారు, మీరు బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవ్వాలి, అందుకే అశుద్ధమైన వికారీ అలవాట్లను తొలగించుకోవాలి"

ప్రశ్న:- ఈ చదువుకు ఏ విషయముతో కనెక్షన్ లేదు?

జవాబు:- ఈ చదువుకు డ్రెస్ మొదలైనవాటితో కనెక్షన్ లేదు, ఇందులో డ్రెస్ మార్చుకోవాల్సిన విషయమేమీ లేదు. తండ్రి అయితే ఆత్మలను చదివిస్తారు. ఇది పాత పతిత శరీరమని ఆత్మకు తెలుసు, దీనికి ఎలాంటి సాధారణ వస్త్రాలను ధరింపజేసినా పర్వాలేదు. శరీరము మరియు ఆత్మ, రెండూ నల్లగా ఉన్నాయి. తండ్రి నల్లగా ఉన్నవారినే తెల్లగా తయారుచేస్తారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పవిత్రమైన జ్ఞానాన్ని బుద్ధిలో ధారణ చేయడానికి తమ బుద్ధి రూపీ పాత్రను బంగారముగా తయారుచేసుకోవాలి. స్మృతి ద్వారానే పాత్ర బంగారముగా అవుతుంది.
2. ఇప్పుడు బ్రాహ్మణులుగా అయ్యారు కనుక శూద్రత్వానికి సంబంధించిన అలవాట్లు అన్నింటినీ తొలగించాలి. చాలా రాయల్టీతో ఉండాలి. మేము విశ్వానికి యజమానులుగా అవుతున్నాము అనే నషాలో ఉండాలి.

వరదానము:- సంగమయుగములో ఒకటికి వంద రెట్లు ప్రత్యక్ష ఫలాన్ని ప్రాప్తి చేసుకునే పదమాపదమ భాగ్యశాలి భవ

సంగమయుగమే ఒకటికి వంద రెట్లు ప్రత్యక్ష ఫలమిచ్చే యుగము, నేను బాబాకు చెందినవాడిని, నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని అని ఒక్కసారి సంకల్పము చేసినా సరే మాయాజీతులుగా, విజయులుగా అయ్యే నషా అనుభవం అవుతుంది. శ్రేష్ఠ సంకల్పము చేయడము - ఇదే బీజము. దీనికి అన్నింటికన్నా పెద్ద ఫలము - స్వయంగా తండ్రి అయిన పరమాత్మ కూడా సాకార మనుష్య రూపములో కలుసుకోవడానికి వస్తారు, ఈ ఫలములో అన్ని ఫలాలు వచ్చేస్తాయి.

స్లోగన్:- ఎవరి ముఖము మరియు నడవడిక ద్వారా పవిత్రత పర్సనాలిటీ మరియు రాయల్టీ అనుభవం అవుతాయో వారే సత్యమైన బ్రాహ్మణులు.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

వర్తమాన సమయములో అనేకాత్మలలో స్వ ఉపకారము చేసుకోవాలన్న కోరిక ఉంది కానీ ధైర్యము మరియు శక్తి లేదు. అటువంటి నిర్బల ఆత్మలకు ఉపకారము చేయడానికి పరోపకారీ పిల్లలైన మీరు నిమిత్తులు. ఉపకారము సత్యమైన మనసుతో చెయ్యటము జరుగుతుంది. విశ్వ రాజ్యాధికారులుగా అవ్వాలంటే స్వ-ఉపకారులుగా అవ్వడముతోపాటు పరోపకారులుగా అవ్వండి.

13-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడిది ఈ మృత్యులోకము యొక్క అంతిమము, అమరలోకము స్థాపనవుతుంది, అందుకే మీరు మృత్యులోకము వారిని స్మృతి చేయకూడదు"

ప్రశ్న:- తండ్రి తమ పేద పిల్లలకు ఏ స్మృతిని ఇప్పిస్తారు?

జవాబు:- పిల్లలూ, మీరు వైస్‌లెస్ (పవిత్రం) గా ఉన్నప్పుడు చాలా సుఖంగా ఉండేవారు. మీ వంటి షావుకారులు ఇంకెవ్వరూ ఉండేవారు కారు, మీరు అపార సుఖవంతులుగా ఉండేవారు. భూమి, ఆకాశము అన్నీ మీ చేతులలో ఉండేవి. ఇప్పుడు తండ్రి మిమ్మల్ని మళ్ళీ షావుకారులుగా చేయడానికి వచ్చారు.

పాట:- నయనహీనులకు దారి చూపించండి ప్రభూ...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఒక్క తండ్రి నుండి అనంతమైన వారసత్వము తీసుకోవాలి. శ్రేష్ఠ కర్మలు చేయాలి. తండ్రి లభించారు కావున ఏ రకమైన ఎదురుదెబ్బలు తినకూడదు.
2. తండ్రి ఏదైతే స్మృతిని ఇప్పించారో, అది గుర్తుంచుకొని అపారమైన సంతోషంలో ఉండాలి. ఏ దేహధారిని స్మృతి చేయకూడదు.

వరదానము:- స్నేహము వెనుక సర్వ బలహీనతలను బలిహారం చేసే సమర్థీ స్వరూప భవ

స్నేహానికి గుర్తు బలిహారము. స్నేహము కోసం బలిహారము చేయడంలో ఎటువంటి కష్టమైనా లేక అసంభవమైన విషయమైనా సంభవము మరియు సహజము అని అనుభవమవుతుంది. కావున సమర్థీ స్వరూపము యొక్క వరదానము ద్వారా సర్వ బలహీనతలను తప్పదు అన్నట్లు కాకుండా హృదయపూర్వకంగా బలిహారము చేయండి ఎందుకంటే సత్యమైన తండ్రి వద్ద సత్యమే స్వీకరించబడుతుంది. కావున కేవలం తండ్రి స్నేహం యొక్క పాటలను పాడకండి కానీ స్వయము తండ్రి సమానంగా అవ్యక్త స్థితి స్వరూపులుగా అవ్వండి, అప్పుడు అందరూ మీ పాటను పాడుతారు.

స్లోగన్:- సంకల్పము మరియు స్వప్నంలో కూడా ఒక్క హృదయాభిరాముని స్మృతియే ఉన్నట్లయితే సత్యమైన తపస్వీలు అని అంటారు.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

బాబా ఎల్లప్పుడూ ఇచ్చే శ్రీమతము ఏమిటంటే - మనసులో ప్రతి ఆత్మ పట్ల శుభ భావన మరియు శుభ కామనను పెట్టుకోండి, అపకారుల పట్ల కూడా ఉపకారము చేసే వృత్తిని పెట్టుకోండి, సంకల్పాలు ఎప్పుడూ సర్వుల పట్ల శ్రేష్ఠమైనవిగా, నిస్వార్థమైనవిగా, సదా దాతాతనపు భావన కలిగినవిగా ఉండాలి. సదా స్వ పరివర్తన మరియు స్వయము యొక్క శ్రేష్ఠ కర్మల ద్వారా ఇతరులు శ్రేష్ఠ కర్మలు చేయడానికి ప్రేరణ ఇచ్చే కర్మలుగా ఉండాలి, అప్పుడు పరోపకారులు అని అంటారు.

14-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రిని స్మృతి చేయడానికి రకరకాల యుక్తులను రచించండి, పురుషార్థం చేసి చార్టు పెట్టుకోండి, అలసిపోకండి, తుఫానులలో స్థిరముగా ఉండండి"

ప్రశ్న:- పిల్లలు తమ ఏ అనుభవాన్ని పరస్పరములో ఒకరికొకరు వినిపించుకోవాలి?

జవాబు:- నేను తండ్రిని ఎంత సమయము మరియు ఎలా స్మృతి చేస్తాను, భోజనము చేసే సమయములో తండ్రి స్మృతి ఉంటుందా లేక అనేక రకాల ఆలోచనలు వస్తూ ఉంటాయా! బాబా అంటారు - పిల్లలూ, ప్రయత్నించి చూడండి. భోజనము చేసే సమయములో తండ్రి తప్ప ఇంకేదీ గుర్తు రావడము లేదు కదా! ఆ తర్వాత పరస్పరములో ఒకరికొకరు అనుభవము వినిపించుకోండి. 2. ఏదైనా బాధాకరమైన దృశ్యము చూసినప్పుడు నా స్థితి ఎలా ఉంది! ఈ అనుభవాన్ని కూడా ఒకరికొకరు వినిపించుకోవాలి.

పాట:- ప్రపంచములోని లక్షలాది మంది ఏమి అన్నా కానీ...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సూర్యవంశీయులుగా అయ్యేందుకు మాత-పితలను పూర్తిగా ఫాలో చేయాలి. స్మృతిలో ఉండేందుకు మరియు తమ సమానముగా తయారుచేసేందుకు శ్రమించాలి.
2. పురుషార్థము చేసి శ్రీమతాన్ని అనుసరిస్తూ శాంతిగా ఉండాలి. పెద్దల ఆజ్ఞను పాటించాలి.

వరదానము:- ఒకే బలము, ఒకే నమ్మకము ఆధారముపై గమ్యాన్ని సమీపముగా అనుభవం చేసే ధైర్యశాలి భవ

ఉన్నతమైన గమ్యాన్ని చేరుకునే ముందు గాలివాన, తుఫానులు తప్పకుండా వస్తాయి, స్టీమరు తీరానికి చేరుకునేందుకు సుడిగుండాలను దాటవలసి ఉంటుంది, అందుకే తొందరపాటుతో గాభరాపడకండి, అలసిపోకండి మరియు ఆగిపోకండి. సహచరుడిని తోడుగా పెట్టుకున్నట్లయితే ప్రతి కష్టం సహజమైపోతుంది, ధైర్యవంతులుగా అయి తండ్రి సహాయానికి పాత్రులుగా అవ్వండి. ఒకే బలం, ఒకే నమ్మకం - ఈ పాఠాన్ని సదా పక్కాగా ఉంచుకున్నట్లయితే సుడిగుండం నుండి సహజంగా బయటకు వస్తారు మరియు గమ్యం సమీపంగా అనుభవమవుతుంది.

స్లోగన్:- ఎవరైతే ప్రకృతి సహితముగా ప్రతి ఆత్మ పట్ల శుభ భావనను పెట్టుకుంటారో, వారే విశ్వ కళ్యాణకారులు.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ప్రతి ఆత్మ పట్ల దయా భావన, సదా సహయోగ భావన, ధైర్యము పెంచే భావన ఉండాలి. ప్రతి పరిస్థితిలో, ప్రతి కార్యములో, ప్రతి సహయోగీ సంగఠనలో నిస్వార్థ భావన ఉండాలి, దానిని పరోపకార భావన అని అంటారు. బ్రహ్మాబాబా స్వయం కోసము ఏదీ స్వీకరించలేదు. మహిమను స్వీకరించలేదు, వస్తువులను స్వీకరించలేదు, నివసించేందుకు స్థానాన్ని కూడా స్వీకరించలేదు. స్థూలముగా మరియు సూక్ష్మముగా సదా "ముందు పిల్లలు" అని అనేవారు, అటువంటివారిని పరోపకారులు అని అంటారు. ఈ విషయములో ఫాలో ఫాదర్ చేసి సమానముగా అవ్వండి.

15-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - పతితముగా, నల్లగా తయారైన ఆత్మలను మరియు శరీరాలను తండ్రి స్మృతితో పావనముగా తయారుచేయండి, ఎందుకంటే ఇప్పుడు పావన ప్రపంచములోకి వెళ్ళాలి"

ప్రశ్న:- భగవంతుడు ఏ పిల్లలకు లభిస్తారు, తండ్రి ఏ లెక్కను తెలియజేసారు?

జవాబు:- ఎవరైతే ప్రారంభము నుండి భక్తి చేసారో, వారికే భగవంతుడు లభిస్తారు. బాబా తెలియజేసిన లెక్క ఏమిటంటే – అందరికన్నా ముందు మీరే భక్తి చేస్తారు, అందుకే మీకే మొట్టమొదట భగవంతుని ద్వారా జ్ఞానము లభిస్తుంది, దాని ఆధారముగా మీరు కొత్త ప్రపంచములో రాజ్యము చేస్తారు. తండ్రి అంటారు – మీరు అర్ధకల్పము నన్ను స్మృతి చేసారు, ఇప్పుడు నేను మీకు భక్తి ఫలాన్ని ఇవ్వడానికి వచ్చాను.

పాట:- నీ దారిలోనే మరణించాలి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ముళ్ళ నుండి పుష్పాలుగా తయారుచేసే అత్యంత ప్రియమైనవారు ఒక్క తండ్రి మాత్రమే, వారిని చాలా ప్రేమతో స్మృతి చేయాలి. సుగంధభరితమైన పావన పుష్పాలుగా అయి అందరికీ సుఖాన్ని ఇవ్వాలి.
2. ఈ జ్ఞానము (చదువు) సంపాదనకు ఆధారము, దీనితో 21 జన్మల కొరకు మీరు చాలా పెద్ద వ్యక్తులుగా అవుతారు, అందుకే దీనిని చాలా బాగా చదువుకోవాలి మరియు చదివించాలి. ఆత్మాభిమానులుగా అవ్వాలి.

వరదానము:- బాధ్యతను సంభాళిస్తూ ఆకారీ మరియు నిరాకారీ స్థితి యొక్క అభ్యాసము ద్వారా సాక్షాత్కార మూర్త భవ

ఏ విధముగా సాకార రూపములో ఇంత పెద్ద బాధ్యత ఉన్నా కూడా ఆకారీ మరియు నిరాకారీ స్థితిని అనుభవం చేయిస్తూ ఉండేవారో, అలా తండ్రిని ఫాలో చేయండి. సాకార రూపములో ఫరిశ్తాతనాన్ని అనుభూతి చేయించండి. ఎవరు ఎంతటి అశాంతి లేక వ్యాకులతతో భయపడుతూ మీ ముందుకు వచ్చినా కానీ మీ ఒక్క దృష్టి, వృత్తి మరియు స్మృతి యొక్క శక్తి వారిని పూర్తిగా శాంతపర్చాలి. ఎవరైనా వ్యక్త భావముతో వచ్చినా, మీ ద్వారా అవ్యక్త స్థితిని అనుభవం చేయాలి, అప్పుడు సాక్షాత్కార మూర్తులు అని అంటారు.

స్లోగన్:- ఎవరైతే సత్యమైన దయార్ద్ర హృదయములో, వారికి దేహము లేక దేహాభిమానము యొక్క ఆకర్షణ ఉండదు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

జ్ఞాన స్వరూప ఆత్మలు సదా ప్రతి ఒక్కరి పట్ల మాస్టర్ స్నేహ సాగరులుగా ఉంటారు. స్నేహము తప్ప వారి వద్ద ఇంకేదీ లేదు. ఎవరు వచ్చినా వారికి స్నేహమే ఇస్తారు. ఈరోజుల్లో సంపద కన్నా కూడా ఎక్కువగా స్నేహము యొక్క అవసరముంది. స్నేహము యొక్క శక్తి ద్వారా శత్రువును కూడా మిత్రునిగా చేసుకోగలరు. అపకారులకు కూడా ఉపకారము చేయగలరు.

"మధురమైన పిల్లలూ - ఈ పాత ప్రపంచము పట్ల అనంతమైన వైరాగులుగా అవ్వండి ఎందుకంటే తండ్రి మీ కోసం స్వర్గము రూపీ కొత్త ఇంటిని తయారుచేస్తున్నారు"

ప్రశ్న:- ఈ అవినాశీ రుద్ర యజ్ఞంలో ఏయే విషయాల కారణంగానే విఘ్నాలు కలుగుతాయి?

జవాబు:- ఇది శివబాబా ద్వారా రచించబడిన అవినాశీ రుద్ర యజ్ఞము, ఇందులో మీరు మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు పవిత్రముగా అవుతారు, భక్తి మొదలైనవి వదిలేస్తారు, ఈ కారణముగానే విఘ్నాలు కలుగుతాయి. మనుష్యులు శాంతి ఏర్పడాలని, వినాశనము జరగకూడదని అంటారు కానీ తండ్రి ఈ రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని రచించింది పాత ప్రపంచ వినాశనము కోసమే. దీని తర్వాతనే శాంతి ప్రపంచము వస్తుంది.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. నోటి నుండి సదా జ్ఞానామృతమే వెలువడాలి. జ్ఞానము ద్వారానే అందరికీ సద్గతిని అందించాలి. ఒక్క తండ్రి నుండే జ్ఞానము వినాలి, ఇతరుల నుండి కాదు.
2. ఎక్కే కళలోకి వెళ్ళేందుకు నడుస్తూ-తిరుగుతూ తండ్రిని స్మృతి చేసే అభ్యాసము చేయాలి. ఈ పాత ప్రపంచము, పాత శరీరము పట్ల మమకారాన్ని తొలగించాలి.

వరదానము:- బుద్ధి రూపీ పాదము ద్వారా ఈ పంచ తత్వాల ఆకర్షణ నుండి దూరంగా ఉండే ఫరిశ్తా స్వరూప భవ

ఫరిశ్తాలకు సదా ప్రకాశ శరీరాన్ని చూపిస్తారు. ప్రకాశ శరీరము కలవారు ఈ దైహిక స్మృతి నుండి కూడా అతీతముగా ఉంటారు. వారి బుద్ధి రూపీ పాదము ఈ పంచ తత్వాల ఆకర్షణ నుండి పైన అనగా అతీతముగా ఉంటుంది. ఇటువంటి ఫరిశ్తాలను మాయ లేక ఎటువంటి మాయావి టచ్ చేయలేరు. కానీ అది ఎప్పుడు సాధ్యమవుతుందంటే, ఎవ్వరికీ ఆధీనులుగా అవ్వనప్పుడు. శరీరానికి కూడా అధికారిగా అయి నడుచుకోవాలి, మాయకు కూడా అధికారిగా అవ్వాలి, లౌకిక మరియు అలౌకిక సంబంధాల ఆధీనతలోకి కూడా రాకూడదు.

స్లోగన్:- శరీరాన్ని చూసే అలవాటు ఉంటే లైట్ శరీరాన్ని చూడండి, లైట్ రూపములో స్థితులవ్వండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

మనసా సేవ చేసేందుకు సర్వుల పట్ల సదా శ్రేష్ఠమైన మరియు నిస్వార్థమైన సంకల్పాలు ఉండాలి, సదా పరోపకార భావన ఉండాలి, అపకారుల పట్ల కూడా ఉపకారము యొక్క శ్రేష్ఠ శక్తి ఉండాలి, సదా దాతాతనపు భావన ఉండాలి. సదా స్వ పరివర్తన. స్వయం యొక్క శ్రేష్ఠ కర్మల ద్వారా ఇతరులకు శ్రేష్ఠ కర్మలు చేయాలనే ప్రేరణను ఇచ్చేవారిగా ఉండాలి.

17-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - చెడు వినకండి, ఒక్క తండ్రి నుండే వినాలి,

గృహస్థ వ్యవహారములో ఉంటూ కమలపుష్ప సమానముగా ఉండాలి"

ప్రశ్న:- ఏ ఆట గురించి యథార్థముగా తెలిసిన పిల్లలు ఎప్పుడూ తికమకపడరు?

జవాబు:- దుఃఖము మరియు సుఖము, భక్తి మరియు జ్ఞానము యొక్క ఆట ఏదైతే నడుస్తుందో, దాని గురించి యథార్థ రీతిలో తెలిసినవారు ఎప్పుడూ తికమకపడరు. భగవంతుడు ఎవరికీ దుఃఖము ఇవ్వరని మీకు తెలుసు, వారు దుఃఖహర్త-సుఖకర్త. ఎప్పుడైతే అందరూ దుఃఖితులుగా అవుతారో, అప్పుడు దుఃఖాల నుండి విముక్తులుగా చేయడానికి వారు వస్తారు.

పాట:- ఈ రోజు ఉదయాన్నే ఎవరు వచ్చారు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఒక్క తండ్రి నుండే ఆత్మిక విషయాలను వినాలి. ఎవరితోనూ వేరే విషయాల గురించి వాదోపవాదాలు చేయకూడదు.
2. దేహీ-అభిమానులుగా అయ్యే కృషి చేయాలి. సతోప్రధానముగా అయ్యేందుకు ఒక్క తండ్రి స్మృతిలో ఉండాలి.

వరదానము:- కర్మల ద్వారా గుణాల దానము చేసే డబల్ లైట్ ఫరిశ్తా మూర్తి భవ

ఏ పిల్లలైతే కర్మణా ద్వారా గుణాలను దానము చేస్తారో, వారి నడవడిక మరియు ముఖము రెండూ ఫరిశ్తా వలె కనిపిస్తాయి. వారు డబల్ లైట్‌గా అనగా ప్రకాశమయముగా ఉంటారు మరియు తేలికదనాన్ని అనుభూతి చేస్తారు. వారికి ఎటువంటి భారము అనుభవమవ్వదు. ప్రతి కర్మలోనూ సహాయాన్ని అనుభవం చేస్తారు. ఏదో శక్తి నడిపిస్తున్నట్లుగా అనిపిస్తుంది. ప్రతి కర్మ ద్వారా మహాదానులుగా అయిన కారణముగా వారికి సర్వుల ఆశీర్వాదాలను మరియు సర్వుల వరదానాలను పొందినట్లు అనుభవమవుతుంది.

స్లోగన్:- సేవలో సఫలతా సితారగా అవ్వండి, బలహీనముగా అవ్వకండి.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ఎటువంటి ఆత్మ సంపర్కములోకి వచ్చినా కానీ - సతోగుణము కలవారైనా, తమోగుణము కలవారైనా, అందరి పట్ల శుభ చింతకులుగా అనగా అపకారులకు కూడా ఉపకారము చేసేవారు. ఎప్పుడూ ఏ ఆత్మ పట్ల ద్వేష దృష్టి ఉండకూడదు ఎందుకంటే వారు అజ్ఞానానికి వశమై ఉన్నారని అనగా వివేకము లేని పిల్లలు అని మీకు తెలుసు. వివేకము లేని పిల్లలు చేసే ఏ కర్మ పట్ల కూడా ద్వేషము కలగదు, ఇంకా అటువంటి పిల్లలపై దయ మరియు స్నేహము కలుగుతుంది.

18-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-02-02-2012 మధువనం

"ఇప్పుడు స్మృతి స్వరూపులుగా అయ్యి అనుభవం యొక్క అథారిటీలుగా అవ్వండి, జ్వాలాముఖి యోగము ద్వారా అందరికీ లైట్ మైట్ కిరణాల సహయోగాన్ని ఇవ్వండి"

- ఈ రోజు బాప్‌దాదా తమ ఎదురుగా మరియు నలువైపులా ఉన్న తమ చిన్నని ప్రపంచాన్ని చూసి హర్షిస్తున్నారు ఎందుకంటే ఈ ప్రపంచం చిన్నదే కానీ అతి ప్రియమైనది ఎందుకంటే ఈ ప్రపంచంలోని ఒక్కొక్కరూ శ్రేష్ఠ ఆత్మలు.
- సమయాన్ని కేటాయించండి, పదే-పదే ఈ స్వమానాల మాలను వేసుకోవడం ద్వారా, బాప్‌దాదా మనల్ని స్వరాజ్యాధికారులుగా తయారుచేసినది అనుభవం చేయడం ద్వారా, స్వమానాలు మీ ఆర్డర్ అనుసారంగా నడవకపోవడము అనేది జరగదు. కేవలం సీట్‌పై సెట్ అయ్యి ఉండండి.
- అనుభవం యొక్క అథారిటీ అన్నింటికన్నా పెద్దది. స్మృతి స్వరూపంలో ఉండటాన్ని అనుభవము అని అంటారు. అనుభవంలో మైమరచిపోండి, ఎవరైతే స్వరూపము యొక్క స్మృతిలో ఉంటారో, వారు ఆ స్వరూపము యొక్క అనుభూతిలో ఉండటం ఇప్పుడు అవసరము ఎందుకంటే అనుభవాన్ని ఎప్పుడూ మర్చిపోలేరు.
- జ్వాలాముఖి యోగంపై మరింత అటెన్షన్ పెట్టండి, దీనితో స్వభావ-సంస్కారాల పరివర్తనలో సహయోగము లభిస్తుంది. అటెన్షన్ పెరిగితే సంస్కారాల టెన్షన్ తగ్గుతూ ఉంటుంది.

వరదానము:- మీ స్వరూపము ద్వారా భక్తులకు ప్రకాశ కిరీటాన్ని సాక్షాత్కారము చేయించే ఇష్టదేవ భవ

ఎప్పటినుండైతే మీరు తండ్రికి పిల్లలుగా అయ్యారో, పవిత్రతా ప్రతిజ్ఞను చేసారో, దానికి రిటర్న్‌లో మీకు ప్రకాశ కిరీటము ప్రాప్తించింది. ఈ ప్రకాశ కిరీటము ముందు రత్నజడిత కిరీటము అసలేమీ కాదు. ఎంతెంతగా సంకల్పము, మాట మరియు కర్మలో పవిత్రతను ధారణ చేస్తూ ఉంటారో, అంతగా ఈ ప్రకాశ కిరీటము స్పష్టమవుతూ ఉంటుంది మరియు ఇష్టదేవుని రూపములో భక్తుల ముందు ప్రత్యక్షమవుతూ ఉంటారు.

స్లోగన్:- సదా బాప్‌దాదా ఛత్రఛాయ లోపల ఉన్నట్లయితే విఘ్న-వినాశకులుగా అవుతారు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

ఏ విధముగా బాప్‌దాదా సదా పిల్లల ప్రతి అడుగులో సహయోగులుగా ఉన్నారు మరియు అంతిమము వరకు ఉంటారు. బాబాకు ఎవరి పట్ల ద్వేషము ఉండదు. వారు సదా అపకారుల పట్ల కూడా శుభ చింతకులుగా ఉంటారు, అదే విధముగా ఫాలో ఫాదర్. ప్రతి ఆత్మ పట్ల సదా శుభ భావాన్ని మరియు భావనను పెట్టుకోండి. వీరు ఇలా ఎందుకు చేసారు అని ఆలోచించేందుకు బదులుగా ఈ ఆత్మ కళ్యాణము ఎలా జరగాలి అన్నది ఆలోచించండి, అప్పుడు మిమ్మల్ని శుభ చింతకులు మరియు విశ్వ కళ్యాణకారీ ఆత్మలు అని అంటారు.